జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 10-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 364 పేజీలు: 4 వెల : రూ.7


# సాక్షిపై.. నిరసనాగ్ని






*** ఆ మీడియా డిబేట్‌లో మహిళలపై వ్యాఖ్యలపై భగ్గుమన్న టీడీపీ నేతలు * కార్యాలయం ఆవరణలో ధర్నా * నేమ్‌బోర్డు తొలగించి.. పత్రికలు దహనం * మహిళలంటే అంత చులకనా అంటూ ఆగ్రహం * అడ్డుకున్న పోలీసులు**

**శ్రీకాకుళం క్రైం, జూన్9 (వార్త):** సాక్షి మీడియాలో ఓ డిబేట్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినవారితోపాటు ఆ మీడియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీడీపీ నేతలు, మహిళా విభాగం నేతలు సోమవారం ఎచ్చెర్లలోని సాక్షి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆ మీడియాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సాక్షి దినపత్రికలను దహనం చేసి, కార్యాలయానికి చెందిన నేమ్‌బోర్డును తొలగించి మంటల్లో వేశారు. కార్యాలయం గేటు నుంచి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. డీఎస్పీ వివేకానంద, జేఆర్‌పురం సీఐ అవతారం, ఎచ్చెర్ల ఎస్ఐ వి.సందీప్‌కుమార్, పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, ముప్పిడి సుజాత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, ఎచ్చెర్ల మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, టీడీపీ నేతలు మెండ దాసునాయుడు, పైడి ముఖలింగం, బల్లాడ అరుణ, మెండ రాజారావు, కొత్తకోట అమ్మినాయుడు, గూరు జగదీష్‌బాబు, మూకళ్ల భాస్కరరావు, అల్లుపల్లి రాంబాబు, కైబాడి రాజు పాల్గొన్నారు.

అమరావతి పై 'సాక్షి' ఛానెల్‌లో ప్రసారమైన చర్చపై ఒక వంక రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తుంటే, మరో వంక' సాక్షి' కార్యాలయాలపై టిడిపి కార్యకర్తలు దాడులు చేసి, ఆస్తులను ధ్వంసం చేయడం అధికార దౌర్జన్యానికి పరాకాష్టగా కనిపిస్తుందని ఐజేయు నాయకులు, స్వామ్నా రాష్ట్ర

## 'సాక్షి'పై దాడి అధికార దౌర్జన్యానికి పరాకాష్ట!
### ఐజేయూ నాయకులు నల్లి ధర్మారావు

అధ్యక్షులు నల్లి ధర్మారావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఛానల్‌లో చర్చను నిర్వహించిన కొమ్మినేనిపై, మితిమీరి వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు నమోదు చేస్తున్నారని, చట్ట పరిధిలో అటువంటి ప్రయత్నాలకు జర్నలిస్టు సంఘాలు అడ్డు చెప్పదన్నారు. ప్రసారమైన చర్చలో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను ఏపీయూడబ్ల్యూజే, స్వామ్నా ఖండించాయని తెలిపారు. 'సాక్షి' యాజమాన్యం కూడా, ఆ వ్యాఖ్యలకు, తమకు సంబంధం లేదని వివరణ ఇచ్చినట్టు గుర్తు చేశారు. చట్ట పరిధిలో ఏం చేసుకున్నా, తమకు అభ్యంతరం లేదని, ఆస్తుల ధ్వంసం, భౌతిక దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని ధర్మారావు తెలిపారు. శ్రీకాకుళం ' సాక్షి ' కార్యాలయంపై టిడిపి కార్యకర్తల దాడిని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ జగదీష్, సనపల రమేష్ కూడా ఖండించారు.

# విద్యతోనే.. రాష్ట్రాభివృద్ధి




*** విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకే అవార్డులు * కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు * విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రదానం**

**శ్రీకాకుళం, జూన్9(వార్త):** ప్రతిభను గుర్తించి, వెన్నుతట్టి ప్రోత్సహించాలని, రాష్ట్రాభివృద్ధి విద్యతోనే సాధ్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ఇచ్చి సత్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు మండలాల వారీగా ఎంపిక చేసి షైనింగ్ స్టార్స్ అవార్డులతో సత్కరించే కార్యక్రమాన్ని సోమవారం శ్రీకాకుళం నగరం లోని 80 అడుగుల రోడ్డులో గల ఆనందమయి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్పి ఎన్ఆర్ఐ ఎంపర్మెంట్ శాఖా మాత్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నరసన్నపేట, శ్రీకాకుళం శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్‌తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతి గుర్తించి వారికి మరింత ప్రోత్సా హం అందించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భవి ష్యత్తులో లక్ష్యాలు చేరుకునేలా సహాయ సహకారాలు అం దించాలన్నారు. దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత యువతపైనే ఉందని తెలిపారు. భవిష్యత్‌లో ఎటువంటి స్థాయిలో ఉన్న ఒక మంచి వ్యక్తిగా సమాజంలో నిలవాల న్నారు. ఎంత చదివినా, ఇంకా చదవాలి అనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. కొత్త విషయాన్ని తెలుసుకొని ఇం కొందరికి జీవనోపాధి కల్పించే దిశగా అడుగులు వేయాల న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అందుకొని మంచి భవిష్యత్ పొందాలన్నారు. జిల్లా ఇం చార్జ్ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు అవార్డులు ఇవ్వ డం చాలా సంతోషంగా ఉందన్నారు. బాగా చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకే కాకుండా మీ గ్రామానికి, మీ జిల్లాకి తద్వారా రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అత్యధిక మార్కులు సాధించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు అందజేయడం చాలా సంతృప్తిగా ఉందన్నారు. 2047 నాటికి ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్త కావాలనే ఉదేశంతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆదర్శ విద్యను అభ్యశిస్తూ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసాపత్రం, మెడల్‌తో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి తిరుమల చైతన్య, ఆర్ఐఓ దుర్గారావు, డి విఎఓ ఆర్.సురేష్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లాలో అన్ని మండలాల పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా లోపింటి పద్మనాభం



**ఇచ్ఛాపురం, జూన్ 9(వార్త):** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పాయితారీకి చెందిన లోపింటి పద్మనాభంను ఎన్నుకున్నారు. ఇచ్ఛాపురంలోని స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు అధ్యక్షతన ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షులుగా తొలిసారిగా మైనార్టీ వర్గానికి అధ్యక్ష పదవి దక్కింది. ఉపాధ్యక్షుడిగా పెదిన దుర్యోధనరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దక్కత కామేశ్వరరావు. కార్య నిర్వాహక కార్యదర్శిగా కరగాని కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి2గా కేత్ర వాసి బేహరా, కార్య నిర్వాహక కార్యదర్శి3గా దున్న కుర్మారావు. కార్యదర్శులుగా ఆశి రామకృష్ణారెడ్డి, మేరుగు నారాయణ రెడ్డి, ఉగ్రపల్లి సత్యనారాయణ, కోశాధికారిగా ఆశి మాధవరావురెడ్డి. కార్యవర్గ సభ్యులుగా బదకల గణపతిని ఎన్నుకున్నారు. సమావేశంలో మెరుగు సూర్య నారాయణ రెడ్డి,దక్కత శ్రీనివాస్ రెడ్డి, దక్కత రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్గో ఎయిర్‌పోర్ట్‌కు వ్యతిరేకంగా లక్ష సంతకాలు



**పలాస, జూన్ 9(వార్త):** కార్గో ఎయిర్‌పోర్ట్‌కు వ్యతిరేకంగా లక్ష సంతకాలు సేకరించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో సోమవారం నిర్ణయించింది. బలవంతపు భూ దోపిడీ ఎందుకు చేస్తున్నారో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయకార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు మద్దిల రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు ప్రశ్నించారు. పలాసలోనీ కళ్యాణ మండపంలో వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి. అప్పారావు అధ్యక్ష తన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పర్యావరణ దినోత్సవం రోజు ఒక మొక్కను నాటి ఎయిర్‌పోర్ట్ పేరుతో లక్షలాది చెట్లను ధ్వంసం చేయడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. పలాస నుంచి ఒక్క ట్రైన్ అయినా ఇతర ప్రాంతాలకు వేయించలేని మీరు కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో బలవంతంగా భూములు గుంజుకోవడాన్ని కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఎవరు ప్రయోజనాల కోసం చేస్తున్నారు. ఈ జిల్లా ప్రజలు ప్రాజెక్టులు పూర్తి చేసి, వంశధార నీటిని చివర భూముల వారికి ఇవ్వాలని, జీడికీ గిట్టుబాటు ధర కల్పించాలని, పర్యావరణాన్ని కాపాడాలని, పలాస నుంచి ఇతర ప్రాంతాలకు ట్రైన్లు వేయించాలని ప్రజలు కోరుతున్నా మీరు ఎందుకు చేయడం లేదని వారు ప్రశ్నించారు. రామ్మోహన్‌నాయుడు ఎంపీ అయిన తర్వాత పలాస నుంచి బయలుదేరిన పాసింజరు డీఎంయూ ట్రైన్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయావని వారు విమర్శించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కళాకారులు కే.హేమసూదన్, కే.బాలాజీరావు బృందం ఆటపాటతో అలరించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, జీడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తెప్పల అజయ్‌కుమార్, కొర్ల. హేమారావు చౌదరి, రైతు కూలీ సంఘం నాయకులు కోనేరు రమేష్, చీకటి ధనంజయ పొట్టి ధర్మారావు లండ రామస్వామి, గుంటి లోకనాథం, భోగిరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అమ్మవారి ఉత్సవాలు

**మెళియాపుట్టి, జూన్ 9(వార్త):** మెళియాపుట్టి మండల కేంద్రంలో మర్రిపోలేరమ్మ తల్లి అమ్మవారు ఉత్సవాలలో భాగంగా రెండవ దినమైన సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు ఆదివారం నాడు అమ్మవారిని ఆహ్వానం పలికి ఉజ్ఞాపన చెప్పి గాంధీ, చంద్రనాయుడుల ఇంటికి తెచ్చి గ్రామ ఉపదేవతలైన ఉజ్జి డమ్మ, మరిడమ్మ, బండార్లమ్మ, నీలమ్మ, తల్లులకు పెద్ద ఎత్తున మురాటలతో చల్లదనం చేశారు. సోమవారం ఉదయం మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించగా భాజా భజంత్రీలు, మేళతాళాలతో పాటు యువకులు శివుడు, రాముడు, సీత, తదితర ప్రత్యేక వేషధారణతో చూపర్లను ఆకట్టుకునేలా సాయంత్రం అమ్మతల్లికి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

# సీసీ రోడ్డు, కాలువలు నిర్మించండి



**పలాస, జూన్ 9(వార్త):** సిమెంట్ రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయాలని పురుషోత్తపురం వాసులు పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్‌ఎస్)కు మొత్తం 11 దరఖాస్తులు వచ్చేయని తెలిపారు. కులాయి కనెక్షన్ల కొరకు, బర్త్, డెత్ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు, సిమెంట్ రోడ్డు, కాలువలు వంటి పలు సమస్యలపై మొత్తం 11 దరఖాస్తులు రాగా అందులో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు కొరకు 6, పెన్షన్ లు కొరకు 2, త్రాగునీటి కులాయ్ కొరకు 2, సిమెంట్ రోడ్డు కాలువ కొరకు -1 దరఖాస్తు అందినట్లు కమిషనర్ తెలియజేశారు. పలాస పురుషోత్తపురం వార్డు ప్రజలు వేణుగోపాలస్వామి గుడికి ఎదురుగా ఉన్న వీధిలో సుమారు 20 సంవత్సరములుగా సిమెంట్ రోడ్డు,సిమెంట్ కాలువ, ఎలక్ట్రికల్ స్తంభముల లేవని వర్షాకాలంలో పూర్తిగా మా వీధులు ఇల్లు నీటిలో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమే కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ తమరు పరిశీలన చేసి మీ వీధికి రోడ్డు కాలువను మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గదర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

## ఆదర్శం పుణ్యవతి



**మందస, జూన్ 9(వార్త):** త్యాగాల్లో కూడా తాము ముందున్నామంటూ నిరూ పించింది ఓ మాతృమూర్తి. ఓ చిన్నారి ప్రాణాపాయస్థితిలో ఉందని మరో మాతృ మూర్తి తన రక్తాన్ని దానం చేసింది. పదిమందికి ఆదర్శంగా నిలిచింది. శశిప్రియ అనే చిన్నారి తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. శశిప్రియకు రక్తం అవసరం కావడంతో మొగిలిపాడు గ్రామానికి చెందిన పుణ్యవతి అనే మాతృమూర్తి తక్షణమే స్పందించారు. ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమె స్వయంగా ఆసుపత్రికి వెళ్ళి బాధిత చిన్నారికి ఆమె రక్తదానం చేశారు. తన రక్తదానంతో మరో పసి ప్రాణానికి ఊపిరి పోసిన మహిళా మాతృమూర్తి పుణ్యవతి త్యాగానికి పలువురు అభినందనలు తెలిపారు. ఆ నలుగురు ట్రస్ట్ ప్రతినిధులు ఆమెకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు



**సరుబుజ్జిలి, జూన్ 9(వార్త):** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల తెలుగు నేలపై పుట్టి, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని, తెలుగు మండలం మహిళా నాయకురాలు పేడడా మణిమ్మ అన్నారు. సాక్షి మీడియా కెఎస్ఆర్ లైవ్ లో కృష్ణంరాజు అమరావతి మహిళలను, మహిళా రైతులను కించపరుస్తూ వేశ్యలు అనే పదాన్ని కూడా వాడడం జరిగిందని, అమరావతి అభివృద్ధిని చూడలేని జగన్మోహన్ రెడ్డి ఇలాంటి తప్పుడు వ్యక్తులతో, తప్పుడు ఆరోపణలు పెట్టి, అమరావతి పై విషంచల్లి అయిదు కోట్ల ఆంధ్రప్రజలు అభినందిస్తున్న రాజధానిని కించపరచడమే ధ్యేయంగా ప్రవర్తిస్తున్నట్టు అనిపిస్తుందన్నారు. పాలించిన ఐదేళ్లు అభివృద్ధి చేయకపోగా, ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి ఆ అభివృద్ధిని ఆపాలనే కోణంలో ఇలాంటి తప్పుడు వ్యక్తులకు చెప్పి, తప్పుడు మాటలు ఆడించేటట్టుగా చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి పైన ఈ ఐదు కోట్ల ఆంధ్రమహిళలు మనోవేధనకు గురిచేసే విధంగా మాట్లాడిన కృష్ణంరాజు లైవ్ టెలికాస్ట్ చేసిన సాక్షి మీడియా పైన, ఇటువంటి తప్పుడు కథనాలు పునరావృతం కాకుండా చూడాలని, సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగు మహిళా అధికారులు, మండల ఇంచార్జులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు,

## అంజనాకు బెల్లుపడా గ్రామస్థుల అభినందన



**ఇచ్ఛాపురం, జూన్ 9(వార్త):** స్థానిక బెల్లుపడా గ్రామానికి చెందిన బచ్చు అంజనా కు గ్రామస్థులు అభినందించారు. ఇటీవలే విడుదలైన ఈ ఏ పి సెట్ ఫలితాలు లో రాష్ట్ర స్థాయి లో 1036 ర్యాంక్ సాధించడం పట్ల అభినందించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మాజీ ఏ ఎం సి చైర్మన్ ఆశి చిరంజీవులు రెడ్డి, పిలక సంతు,బుడ్డేపు వెంకట స్వామి, నీలాపు ఢిల్లీ,దుర్గాసి పాపా రావు, బడే దొరబాబు, ఎదురు రాజు,లోపింటి ఖగపతి,ఎదురు మధు,పులి గణేష్, తదితరులు పాల్గొన్నారు. అంజనా తండ్రి బచ్చు శంకర్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుని గా పనిచేస్తున్నారు తల్లి విజయ లక్ష్మి సాధారణ గృహిణి.

# దళితుల భూమిపై పెత్తందారుల కన్ను

- -న్యాయం కోసం దళిత మహిళ పోరాటం
- - భూమి విడిచి పెట్టేది లేదు
- -మీడియా ముందు వాపోయిన బాధితురాలు



**పలాస, జూన్ 9(వార్త):** యోగాతోనే ఆరోగ్యమని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నా గ్రామాల్లో నానాటికి కొనసాగుతున్న దళితులపైన దౌర్జన్యాలు పరిపాటిగా మారాయి. 60 ఏళ్లుగా సాగు హక్కులో ఉన్న దళితుల భూములపై పెత్తందారులు దౌర్జన్యం కొనసాగుతూనే ఉంది. పలాస మండలంలోని కాంట్రగడ గ్రామానికి చెందిన దళిత మహిళ చింతల సరస్వతి భూమి సర్వే నెంబర 61/7 లో గల భూమి సుమారు ఐదు ఎకరాలు ఇందిరాగాంధీ హయాంలో పేద హరిజన, గిరిజనులకు భూ పంపిణీలో భాగంగా తన మామ అయిన చింతల బాలాజీ, తన కుమారుడు చింతల సుందరరావు సాగు హక్కులో సుమారు 5 ఎకరాలు నేటి వరకు సాగులో ఉందని ఆమె తెలిపారు. ఆ భూమిపై సదర గ్రామస్తులు రహదారి నిర్మాణం పేరుట తన భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించి తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని సోమవారం ఆమె మీడియాముందు ఆవేదనవ్యక్తం చేసారు. చావనైనా చస్తాను గాని భూమి మాత్రం విడిచి పెట్టనని అన్నారు. పేద దళితులపై గ్రామాల్లో అగ్రవర్ణస్తులు ఇటువంటి దౌర్జన్యాలు చేయడం సమంజసం కాదని అన్నారు. రహదారి నిర్మాణం కోసం తాను ఏమీ అడ్డు చేయనని గతంలో కూడా సొంత డబ్బులతో రహదారి నిర్మాణం చేయడానికి ప్రయత్నించానని అయితే రహదారి నిర్మించేటప్పుడు ఇరు వర్గాల భూములు సరి సమానంగా తీసి రహదారి నిర్మాణం చేయాలని తాను అంటున్న సరే ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ విషయంపై గతంలో కూడా గ్రామస్తులు దౌర్జన్యం చేయగ దళిత సంఘాలను కూడా ఆశ్రయించానని ఆమె తెలిపారు. అయితే ఈ విషయమై గ్రామస్తులు ఫిర్యాదు మేరకు సోమవారం ఆర్డీవో సంఘటన స్థలానికి చేరుకొని భూమిని పరిశీలించారు. దీనిపై సమగ్రమైన దర్యాప్ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తానని అన్నారు.

## పోలీసు జాగిల తో తనిఖీలు

**ఇచ్ఛాపురం, జూన్ 9(వార్త):** పోలీసు జాగిలం కెనైన్‌తో తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్ పి ఆదేశాలు మేరకు గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, తరలించకుండా ఉండేందుకు సోదాలు చేపట్టారు. సీఐ ఎం.చిన్నంనాయుడు పర్యవేక్షణలో రిలయన్స్ స్మార్ట్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సీతంపేటలో రేపు జాబ్ మేళా

**సీతంపేట, జూన్ 9(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ చదివి 18-28 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఈనెల 11న యూత్ ట్రైనింగ్ సెంటర్లో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 12కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను https://naipunyam.ap.gov.inవెబ్సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్తో పాటుగా రెస్యూమ్, ఆధార్కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జిరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9గంటలకు హాజరుకావాలని ఐటీడీఏ పీవో సూచించారు. ఇతర వివరములకు 6301275511, 7993795796 నందు సంప్రదించాలని సూచించారు.




## సూర్యోదయ విద్యార్థిని సుస్మితాసాహు ప్రతిభ



**మందస, జూన్ 9(వార్త):** మందస లోని సూర్యోదయ స్కూల్ విద్యార్థిని ప్రతిభ చాటింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన సైనింగ్ స్టార్స్ అవార్డుకు ఓసీ విభా గంలో ఎంపికైంది. మందస గ్రామానికి చెందిన మన సూర్యోదయ స్కూల్ విద్యార్థిని సుస్మితా సాహు.. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నా యుడు, శ్రీకాకుళం ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, డీఈఓ తిరుమలచైతన్య సమక్షంలో రూ.20,000ల బహుమతి, మెడల్, ప్రశంసాపత్రం అందుకుంది. సుస్మితా సాహుకు సూర్యోదయ స్కూల్ యాజమాన్యం, సిబ్బందితో పాటు స్థాని కులు అభినందలు తెలిపారు.

## అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, జూన్ 9(వార్త):** నియోజకవర్గ అభివృద్ధి కి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పి 4 మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష నకు ప్రత్యేక అధికారి శశిభూషణ్, తహసీల్దార్ వెంకట రావు, ఎంపిడిఓ రామారావు కమీషనర్ రమేష్ మరియు,అందరూ మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు. సంపద ఎలా సృష్టించాలి, పేదరికా న్ని ఎలా నిర్మూలన చేయాలి , నియోజకవర్గలో వున్నా వనరులు ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశం లా పై రాష్ట్రంలో 175 నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు తో మినిస్టర్ లు, జిల్లా కలెక్టర్ ల తో విజన్ 2047 పై సూచనలు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



**ఇచ్ఛాపురం, జూన్ 9(వార్త):** కవిటి మండలం పరిధి కరపాడు టోల్ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇచ్చాపురం ఉప్పల వీధి కి చెందిన గేదల నాగరాజు( 35) అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. కంచిలి సంబరాలు కి వెళ్లి వస్తుండగా మృతి చెందాడు. మృతుని కి భార్య దివ్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాల కేంద్రం లో పాలు సరఫరా చేసి కుటుంబాన్ని పోషిస్తున్నా రు. ఇటీవలే ఈ కుటుంబం లో వరుస మరణాలు తో రోడ్డు న పడింది. కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ముగ్గురికి షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డులు

**భామిని, జూన్ 9(వార్త):** భామిని ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జి. జగదీష్, జి.జిటు, మీసాల వరుణ్ సైనింగ్ స్టార్ ప్రతిభా పురస్కారాలను, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ అవార్డు కింద ప్రతి విద్యార్థికీ రూ. 20,000 నగదు, ప్రశంస పత్రాన్ని అందజేస్తారని తెలిపారు. అవార్డు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ శివ కుమార్, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.



# ప్రజా ఫిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కరించాలి

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**

**-57 వినతుల స్వీకరణ**

**శ్రీకాకుళం, జూన్ 9(వార్త):** ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో చట్ట పరిధిలో పరిష్కరించాలి అని ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ నిర్లక్ష్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించి బాధ్యతలకు న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ 57 మంది నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో ఎస్పీ స్వయంగా వృద్దులు వికలాంగుల అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి.. అధికారులశ్రీఅ ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 57 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాల, సివిల్ ఇతరత్రా అంశాలు ఉన్నాయి.



# సిరిమాను సందర్భంగా శ్రీకాకుళంలో ట్రాఫిక్ ఆంక్షలు

**శ్రీకాకుళం, జూన్ 9(వార్త):** పాత శ్రీకాకుళంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి, నుకాలమ్మ తల్లి సిరిమాను ఉత్సవం పండుగ నేపథ్యంలో జూన్ 10,11 (మంగళవారం, బుధవారం) రెండు రోజులు పాటు ట్రాఫిక్ ఆంక్షలు చేపట్టి,ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది అని కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి శ్రీకాకుళం పట్టణ పోలీసులు తీసుకున్న ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు ను పాటించి, పోలీసు వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు, సోమవారం ఓ ప్రకటన జారీ చేశారు.

**ట్రాఫిక్ మళ్లింపు రూట్ మార్గాలు..**

1) పొట్టి శ్రీరాములు జంక్షన్ నుంచి జిల్లా పరిషత్, సంతోషి మాత గుడి, కలెక్టర్ బంగ్లా మీదుగా కునుకు పేటకు వెళ్ళుటకు ఎటువంటి వాహనాలు కు అనుమతి లేదు.

2) 80 అడుగుల రహదారి, వాంబే కోలనీ మీదుగా కునుకుపేటకు వెళ్ళుటకు కూడ వాహనాలకు అనుమతి లేదు.

3) కునుకు పేట నుంచి కలెక్టర్ బంగ్లా,సంతోషి మాత గుడి,జిల్లా పరిషత్ మీదుగా పొట్టి శ్రీరాములు జంక్షన్ నకు చేరుకునటకు వాహనాలు కు అనుమతి లేదు.

4)అదేవిధంగా కునుకుపేట నుంచి వాంబే కోలనీ మీదుగా 80 అడుగుల రహదారి మార్గంలో వెళ్ళటకు కూడ వాహనాలు కు అనుమతి లేదు.

5) శ్రీకాకుళం పట్టణం నుంచి కునుకు పేటకు వెళ్ళవలసిన వారు 80 అడుగుల రహదారి కూడలి, అరసవల్లి, ఖాజీపేట మీదుగా కునుకు పేటకు చేరుకోవలను.

6) వాహనాలు పార్కింగ్ నిమిత్తం పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద పోలీసు పెట్రోల్ బంకు వెనుక భాగం ఖాళీ స్థలం,80 అడుగుల రహదారి మార్గంలో ఎంపీ గారి నివాసం ప్రక్కన ఉన్న ఖాళీ స్థలం, అదేవిధంగా ఎగ్జిబిషన్ ప్రక్కన ఉన్న వాకింగ్ మైదానంలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయవలెను.

7) ఈ ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు జూన్ 10వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 01:00 గంట నుంచి రాత్రి 12.00గంటలు సిరిమాను ఉత్సవం పూర్తయ్యేవరకు వర్తిస్తాయి.

8) జూన్ 11వ తేదీ బుధవారం ఉదయం 09:00 గంటల నుంచి సాయంత్రం 05.00గంటలు వరకు వర్తిస్తాయి.

9)శ్రీకాకుళం పట్టణ పోలీసులు తీసుకున్న ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు ను పాటించి, పోలీసు వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు.

# రోడ్డు తవ్వారు.. మరిచారు..!

**భామిని, జూన్ 9(వార్త):** భామిని మండలంలోని పాలిష్ కోట పంచాయతీ జక్కరగూడ గ్రామంలో రోడ్లను తవ్వి వదిలేయడం వలన వాహనదా రులు, ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గత దశాబ్ద కాలంగా రోడ్లు లేకపోవడం వలన ఈ రహదారిలో రాకపోకలు సాగించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు వాపోతున్నారు. ఈ గిరిజన గ్రామాలకు కాంట్రాక్టర్ గత మూడున్నర నెలలుగా రోడ్డును తవ్వి వదిలేసి పనులు ప్రారంభించక పోవడం వలన గిరిజన గ్రామాల ప్రజలు పూర్తిగా ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై అధికార యంత్రాగం,నాయకులు స్పందించి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# గురువులకు ఘన సన్మానం



**మందస, జూన్ 6(వార్త):** గురువు ఒక ఆదర్శ వ్యక్తి.. వారి జీవితం, బోధన శిష్యులకు మార్గదర్శకాలుగా ఉంటాయని పలువురు వక్తలు అన్నారు. మందస మండలం లింబుగాం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా మార్పు జగన్మోహన్రావు నియామకంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం తెలిపారు. ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ 2015-2019 వరకు నాలుగు సంవత్సరాలు ఇదే పాఠశాలలో పనిచేసి స్కూల్ అసిస్టెంట్ తెలుగు ప్రమోషన్ రావడంతో వేరే పాఠశాలకు వెళ్లారని, తను పనిచేసిన కాలంలో పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడానికి విద్యాభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల సంఖ్య 24 నుండి 64 వరకు పెంచారని, ఇద్దరు పని చేస్తున్న పాఠశాలలో నలుగురు కొత్త ఉపాధ్యాయులు రావడానికి కారణమయ్యారని కొనియాడారు. తమ వద్ద విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు పేరుగాంచిన ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ గ్రామస్తులు హామీ ఇచ్చారు. విద్యార్థులకు మంచి బోధన అందించి సత్ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గున్న రాజు, పూజారి తాతారావు, దున్న మన్మధరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాలిన వెంకట్రావు, వైస్ చైర్మన్ పత్రి మోహన్ రావు, పూర్వపు చైర్మన్ సాలిన రామారావు, అంబుగాం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మండల లక్ష్మీనారాయణ, అంగన్వాడి సిబ్బంది కృష్ణవేణి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

## శ్రీకాకుళం



## బాలేరు పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య పరీక్షలు

**భామిని, జూన్ 9(వార్త):** భామిని మండలంలో బాలేరు పిహెచ్సిలో డా. శివకుమార్ ఆధ్వర్యంలో పిఎం సురక్ష మాతృ అభియాన్ భాగంగా 42 మంది గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, మందులపై అవగాహన కలిగించారు. ట్రస్టు ద్వారా గర్భిణులకు భోజనాలను అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# యోగదాయకం

**-జిల్లాలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్నిచోట్లా ర్యాలీలు**

**ప్రధాని మోదీ సభకుజిల్లా నుంచి 80 వేలమంది**

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, జూన్ 9(వార్త):** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా మాస్ యోగ ర్యాలీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, సచివాలయ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పౌరులు పెద్దఎత్తున పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది. సోమవారం ఉదయం 7 గంటలకు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల నుంచి ఏడు రోడ్ల జంక్షన్ వరకు జరిగిన యోగా ర్యాలీకలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఏడు రోడ్లు కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి హాజరవుతారని, ఈ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 14న సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తామణి, జిల్లా నుంచి 80 వేల మంది యోగా ఔత్సాహికులు విశాఖకు వెళ్లి ప్రధాన కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. యోగాను జీవనశైలిలో భాగంగా మార్చుకోవాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ర్యాలీల ఉద్దేశమని పేర్కొన్నారు.




శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వం రావు, ఆర్డీఓ కె.సాయిప్రత్యూష, డిఆర్డిఎ పిడి కిరణ్‌కుమార్, డ్వామా పిడి సుధాకర్, జిల్లా ఆయుష్ అధికారి డా. జగదీష్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతిశ్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జగన్మోహనరావు, వివిధ స్వచ్ఛంద సంస్థల యోగా కేంద్రాల ప్రతినిధులు, నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




**పలాస, జూన్ 9(వార్త):** యోగాతోనే ఆరోగ్యమని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశములను అనుసరించి సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో కమిషనర్ ఆధ్వర్యంలో యోగ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ పలాస ఇందిరా చౌక్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, స్వచ్ఛందంగా ప్రజలు కూడా పాల్గొన్నారు.

**మందస, జూన్ 9(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా గ్రామాలలో ఎక్కువ మందిని సమాయత్తం చేస్తూ, మొబైల్ లో రిజిస్ట్రేషన్ చేయిస్తూ, యోగా పై అవగాహనను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు తారక మోహన్, ముఖలింగం, మంగమ్మ, అకౌంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, వి.వో.ఏ.లు శోభారాణి, శారద, నాగమణి తదితరులు పాల్గొన్నారు.







**ఇచ్ఛాపురం, జూన్ 9(వార్త):** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆద్వర్యంలో ఇచ్ఛాపురం పురపాలక సంఘం కార్యాలయం నుంచి పాత బస్ స్టాండ్ కూడలి వరకు యోగాంధ్ర నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. తిరిగి మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు పాత్రో , శానిటారి ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ , మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

**పలాస, జూన్ 9(వార్త):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందడంతో పాటు జీవనశైలిలో మార్పులు గమనించవచ్చని, ఆరోగ్యానికి మించిన సంపద ఇంకేమి ఉండదని పలాస ఆర్డీవో గ్రంధి వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం తలపెట్టిన యోగాంధ్రకు శ్రీకాకుళం జిల్లాలో విశేష స్పందన లభిస్తుందన్నారు. పలాస మండలం రెంటికోట గ్రామంలో సోమవారం రాలిను సచివాలయం నుంచి రెంటికోట పిహెచ్ వరకు చేపట్టిన యోగాంధ్ర ర్యాలీలో ఆర్డీవో ఇతర అధికారులతో కలసి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ మన పూర్వీకులను తెచ్చిన సాంప్రదాయ వైద్యమని చెప్పారు. యోగాతో రుగ్మతలు న్యాయం చేయొచ్చని, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేవని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్, మండల, గ్రామస్థాయిలలో యోగా ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు గ్రామంలో ఉన్న ప్రతీపౌరుడూ పాల్గొన్నారని తెలిపారు. యోగాను దినచర్యలో భాగం చేసుకొని, ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకోవాలని తెలిపారు.

రెంటికోట సర్పంచ్ శాసనపురి తిరుమలరావు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే ముఖ్య ఉద్దేశ్యంగా చేపడుతున్న యోగాంధ్ర తప్పకుండా ఆరోగ్యకర మైన జీవితాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంత్ కుమార్, పలాస డిటి గిరిబాబు, వెలుగు ఏపిఎం జాంబవతి, రెవెన్యూ సిబ్బంది, మండల సిబ్బంది, రెంటికోట సచివాలయం సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.







**మెళియాపుట్టి, జూన్ 9(వార్త):** ప్రస్తుత నీటి సమాజంలో మనిషి యాంత్రిక జీవన సాగిస్తున్న క్రమంలో యోగాతోనే ఆరోగ్యమని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు, మెలియాపుట్టి మండల ప్రత్యేక అధికారి లింగాల వెంకట మధుబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశములను అనుసరించి సోమవారం నాడు మెలియాపుట్టి మండల కేంద్రంలో తహసిల్దార్ పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండాల ఆధ్వర్యంలో యోగ ర్యాలీని నిర్వహించారు. మూడు రోజుల కోడలిలో మానవహారం గా ఏర్పడి యోగ వల్ల ప్రజలకు కలిగే ఉపయోగాలను నినాదాలు రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు ఉదయం యోగా చేయటం వలన ఆరోగ్యం, మనసు ప్రశాంతంగా ఉంటుందని అనేక అంశాలపై మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మధుబాబు తో పాటు తహసిల్దార్ పాపారావు ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, డిప్యూటీ తహసిల్దార్ రాము, మండల విద్యాశాఖ అధికారులు దేవేంద్రరావు, పద్మనాభం, సీనియర్ సహాయకులు ఎస్ వి జె మోహన్రావు, ఏపిఎం త్రినాధమ్మ, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జేజేఎస్ ప్రతాప్, పలువురు ఉద్యోగులు, సిబ్బంది, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546